తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
ఆదివారం । మే । 05 । 2024


# శ్రీశ్రీశ్రీ రంగనాయక స్వామిని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా. జిల్లెల చిన్నారెడ్డి





- **శ్రీ శ్రీ శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు ప్రారంభం..**

**శ్రీరంగాపూర్/ వనపర్తి, మే 04 (పీపుల్స్ మోటివేషన్):-**

తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి అభిమానించి, అహంకారపురితమైన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపి ప్రజా ప్రభుత్వమైన కాంగ్రెస్ పార్టీకి ఏ విధంగా అయితే పట్టం కట్టారో అదేవిధంగా ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కూడా బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపి కేంద్రం లో కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇవ్వాలని కోరారు. ఇక్కడ రాష్ట్రంలో కాని అక్కడ కేంద్రంలో కాని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారెంటీ నారీ హామీలను తప్పకుండా ప్రజలకు అందుతాయని తెలిపారు.బీజేపీ బీఆర్ఎస్ ఇచ్చిన మోసపూరిత హామీలను మాటలను నమ్మి మోసపోవద్దు అని తెలిపారు. మన నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి అయిన డా.మల్లు రవి గారి హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అని కోరారు ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు శ్రీ రంగపుర్ జడ్పిటిసి రాజేంద్ర ప్రసాద్ యాదవ్ వనపర్తి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కదిరే రాములు, జిల్లా %ూఎ% విభాగం అధ్యక్షులు కొంకి రమేష్,వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దివాకర్ యాదవ్,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బి.కృష్ణ ,పెద్దమందడి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పెంటాన్న ,గోపల్పేట్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గణేష్ గౌడ్, శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాములు యాదవ్, పెబ్బైర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కరుపాకుల వెంకట్ రాములు యాదవ్, వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు గంగాధర్ యాదవ్,నరసింహ, బాబా,ప్రవీణ్ రెడ్డి,గద్దం వినోద్,చరణ్ కుమార్, శ్రీ రంగపుర్ మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు విష్ణు,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కుమ్మరి గోవింద్,మద్దిలేటి,రామరాజు,బహుజన రమేష్, పట్టణ %ంఎ% విభాగం అధ్యక్షులు శ్రీను,దేవుజ్య నాయక్, సోప్పరి రమేష్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అరవింద్, మౌలాలి, మహేష్, రాము కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సుజాతమ్మ... మీదే గెలుపు...





- **వైసీపీ నియంత పాలనను భరించలేకపోతున్నాం...**
- **ఎన్డీఏ ప్రభుత్వంతోనే మాబ్రతుకులలో వెలుగు జన విజయ యాత్రలో సుజాతమ్మ అడుగడుగునా ఆశీర్వాదాలు, హారతులు పడుతున్న ప్రజలు**

**ప్యాపిలి, మే 04 (పీపుల్స్ మోటివేషన్):-**

ప్యాపిలి పట్టణంలో శనివారం రోజు ఎన్డీఏ కూటమి అభ్యర్థి కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి సతీమణి మాజీ ఎమ్మెల్యే సుజాతమ్మ కు పట్టణంలో మహిళలు భారీ ఎత్తున ఘన స్వాగతం పలికారు మే 13న జరిగే ఎన్నికలలో మీ భర్తను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామమ్మా.... అంటూ ఎన్నికల ప్రచారాన్ని వెళ్తున్న గ్రామస్థులు అడుగడుగునా హారతులు పట్టి, ఆశీర్వదిస్తున్నారు. మీతోనే మేమమ్మా అంటూ మండలంలోని పంచాయితీ వాసులు ఘన స్వాగతం పలికారు. చంద్రపల్లి నాగేశ్వరరావు యాదవ్,ప్యాపిలి మండల టిడిపి అధ్యక్షుడు రామసుబ్బయ్య,మాజీ ఎంపీపీ శ్రీనివాసులు , మార్కెట్ యాడ్ చైర్మన్ మూర్తి, బత్తుల రమేష్ రెడ్డి కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అయితే ఎన్నికల ప్రచారంలో కూటమిలోని ఉన్న అన్ని పార్టీల శ్రేణులు ఏకతాటపైకి వచ్చి ప్రచార పర్వాన్ని హెరీరెత్తించాయి. సుజాత మ్మతోనే మార్పు సాధ్యమంటూ శ్రేణులు ఢంకా బజాయిస్తున్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో డోన్ నియోజకవర్గం జనసేన, టిడిపి, బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న నా భర్తకు ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇస్తే నియోజకవర్గ రూపురేఖలు మార్చుతానని సుజాత మ్మ తెలిపారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన వైసిపి పాలకులు రాష్ట్రాన్ని అభివృద్ధిలో 20 ఏళ్ల వెనక్కి తీసుకెళ్లిపోయారన్నారు. సమస్యలు ఎక్కడకక్కడే తాండవం చేస్తున్నాయన్నారు. వైసీపీని నమ్మి, మద్యపాన్నిషేధమంటూ నమ్మ పలికి ప్రజలను నట్టేట ముంచారు ఒకరికి ఓటేస్తే మూడు మండలాల్లోనూ నలుగురేసి తయారయ్యి... దోపిడీ చేసి.. కొండలు, గుట్టలు, చెరువులు, ఇసుక ర్యాంపులు ఇష్టారాజ్యంగా దండకున్నారన్నారు. నియోజకవర్గంలో యువతకు కనీస ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేవన్నారు. గత ఎన్నికలకు ముందు ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చిన పరిస్థితి ఇక్కడ కాన రాలేదన్నారు. ప్రస్తుతం మళ్లీ ప్రజాప్రతినిధిని ఎన్నుకునే అవకాశం వచ్చిందని, ఓటర్లందరూ విజ్ఞతతో ఆలోచించాలని ఆమె కోరారు. ఉమ్మడి అభ్యర్థిగా తనభర్త కు అవకాశం ఇస్తే.. ఎమ్మెల్యేగా ఐదేళ్లలో 25 ఏళ్లు గుర్తుండిపోయే అభివృద్ధిని తీసుకువస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో రాబోయేది టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. అలాగే కేంద్రంలో మళ్లీ బిజెపి అధికారంలోకి రావడం, మోదీ ప్రధాని కావడం ఖాయం అన్నారు. ఇక్కడ తనభర్తను ఎమ్మెల్యేగా గెలిపిస్తే.. ఖచ్చితంగా రాష్ట్రం, కేంద్రం నిధులతో పాటు తన వ్యక్తిగత శ్రద్ధతో ఈ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఒక రోల్ మోడల్గా తీర్చు దిద్దుతానని హామీ ఇచ్చారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించేలా చూస్తానని, అలాగే రైతు కూలీలకు కూడా పని కల్పించేలా చర్యలు తీసుకుంటానన్నారు. అలాగే నియోజక వర్గంలో డ్రైనేజీ వ్యవస్థను క్రమబద్ధీకరిస్తామన్నారు. అన్ని గ్రామాల్లోనూ త్రాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటానన్నారు. ప్రధానమైన త్రాగనీరు, ఆహారం, విద్య, ఉద్యోగ భద్రత, ఉపాధి అవకాశాలనుమెరుగుపరచడంపై ప్రత్యేక దృష్టి సారిస్థానని తెలిపారు. ఒకపక్కా ప్రణాళికతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ఒక లక్ష్యంతో ముందడుగు వేస్తున్నట్లు ఆమె వెల్లడించారు. నియోజకవర్గంలో ప్రతి పేదవాడి కష్టం తన కష్టంగా భావించి వారిని ఆదుకుంటామన్నారు. చంద్రబాబు ఆశయ సాధన లక్ష్యంగా కుటుంబం అంతా ప్రజల్లోనే ఉన్నామన్నారు. రోజుకు 18 గంటలు మీ సమస్యలు తెలుసుకోవడం, మవంతు సేవ చెయ్యడం కోసమే పని చేస్తానన్నారు. ఒక్క ఛాన్స్ ఇస్తే అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానని అన్నారు. కావునా ప్రజలు నా భర్తను ఆశీర్వదించి గెలిపించాలని అభ్యర్థించారు. గడపగడపకు తిరిగి సైకిల్ గుర్తుకు ఓటు వేయ్యాలని అభ్యర్థించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కల్పించే సంక్షేమ పథకాలను వివరించి ఈసారి మద్దతు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంకిరెడ్డి, రామ్మోహన్ యాదవ్, నాగేంద్ర, గండికోట పెద్ద రామాంజనేయులు, కొంగనపల్లి మధు,టి వెంకటేష్, గోపాల్,ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 7న రుద్రవరం మండల సర్వసభ్య సమావేశం



**నంద్యాల/రుద్రవరం, మే 04 (పీపుల్స్ మోటివేషన్):-**

ఈనెల 7వ తేదీన రుద్రవరం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రామచంద్ర తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమాలని అనుసరించి ఎంపీపీ బాలస్వామి అధ్యక్షతన 7 తేదీ ఉదయం 11 గంటలకు సర్వసభ్య సమావేశం ప్రారంభమవుతుందన్నారు. ఈ సమావేశానికి ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, ఆయా శాఖలకు చెందిన అధికారులు వారి ప్రగతి నివేదికలతో సమావేశానికి సకాలంలో హాజరు కావాలని ఎంపీడీవో కోరారు.

# ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థిని ని సన్మానించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి



**శ్రీరంగాపూర్/ వనపర్తి, మే 04 (పీపుల్స్ మోటివేషన్):-**

శ్రీరంగాపూర్ పట్టణ కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన జె.పల్లవి డాటర్ ఆఫ్ జె రవి,పెద్దమందడి బాలికల గురుకుల పాఠశాలలో చదివి ఇంటర్ ప్రథమ సంవత్సరం బైపిసి గ్రూపులో 440 మార్కులకు గాను 432 మార్కులు సాధించినందుకు తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ గౌరవనీయులు డాక్టర్ జి చిన్నారెడ్డి శ్రీరంగాపూర్ పట్టణానికి వచ్చిన సందర్భంగా అమ్మాయిని సన్మానించి స్వీట్ తినిపించి తల్లిదండ్రులను అభినందించారు భవిష్యత్తులో మంచి చదువులు చదివి తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చి జీవితంలో స్థిరపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, శ్రీరంగాపూర్ మండల్ జడ్పిటిసి రాజేంద్రప్రసాద్ యాదవ్ , శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు యాదవ్, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రామచంద్రయ్య యాదవ్ టౌన్ అధ్యక్షులు గోవిందు మండల ఉపాధ్యక్షులు విష్ణు, టౌన్ ఉపాధ్యక్షులు రామరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దిలేటి, పి శ్రీనివాసులు, సురేష్ ల్యాబ్, సోషల్ మీడియా రమేష్, గంగాధర్ ,సురేష్ బహుజన రమేష్, పెబ్బేరు మండల వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలన్నీ తీరుస్తా..

- **అలిషరీబాగ్, బి.క్యాంపులో టి.జి భరత్ భరోసా యాత్ర**
- **సమస్యలు మొరపెట్టుకున్న స్థానికులు**
- **కర్నూలు టిడిపి అభ్యర్థి టి.జి భరత్**



**కర్నూలు/బి.క్యాంప్, మే 04 (పీపుల్స్ మోటివేషన్):-**

ప్రజలకు తోడుగా ఉంటానని చెబుతూ భరోసా యాత్రను కొనసాగిస్తున్నట్లు కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ అన్నారు. నగరంలోని అలిషరీబాగ్, బి.క్యాంపులో ఆయన టి.జి భరత్ భరోసా యాత్ర కార్యక్రమం చేపట్టారు. వీధివీధిలో తిరుగుతూ ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను కలిసి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ఆయన అభ్యర్థించారు. ఈ సందర్భంగా ప్రజలు విద్యుత్ తీగలు, కాల్వలు, త్రాగునీరు, పెన్షన్ల సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమస్యలు ఎవ్వరూ పరిష్కరించడం లేదని మొరపెట్టుకున్నారు. అనంతరం టి.జి భరత్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ప్రజలందరికీ సమస్యలే మిగిలాయన్నారు. ఏ వీధికి వెళ్లినా ఇవే సమస్యలు చెబుతున్నారన్నారు. తాను గెలిచిన తర్వాత డ్రైనేజీ, విద్యుత్ తీగల సమస్యలను ప్రణాళికాబద్ధంగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఇంటికీ త్రాగునీరు అందించేందుకు తప్పకుండా కృషి చేస్తానని చెప్పారు. అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తానన్నారు. ప్రజలు కులం, మతం చూడకుండా తనకు ఓటు వేసి గెలిపిస్తే ఇవన్నీ చేయడానికి తనకు అవకాశం వస్తుందన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వబోతున్నట్లు తెలిపారు. కర్నూలుకు తాను ఎమ్మెల్యేగా ఉంటే ప్రజలకు మంచి చేసేందుకు ముందుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, కార్పొరేటర్, జనసేన ఇంచార్జి అర్షద్, కార్పొరేటర్ లతీఫ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గీతా మాధురి, టిడిపి నేతలు ఆర్జా రామకృష్ణ, హమీద్, శ్రీధర్, మోయిన్ బాషాజ్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు. బి. క్యాంపులో యాత్ర ప్రారంభం సమయంలో బిజెపి నేతలు భారీ గజ మాలతో స్వాగతం పలికారు.



